ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 65 పేజీలు - 04 వెల - 04/- శనివారం 14 డిసెంబర్ 2024

# జైలు బెయిలు

## అల్లు అర్జున్ అరెస్టు పై హైడ్రామా



- ఉదయాన్నే అరెస్ట్ 2 గంటలపాటువిచారణ
- తరువాత నాంపల్లి కోర్టుకు 14 రోజుల రిమాండ్
- మరోవైపు హైకోర్టులో క్వాష్ పిటిషన్
- సుదీర్ఘ వాదనలు.. ఉత్కంఠ కేసులోనిసెక్షన్లపై అభ్యంతరం
- నటుడైతే సినిమాచూడకూడదా?
- తొక్కిసలాటకు ఆయనొక్కడేబాధ్యుడా?
- మహిళ మృతి బాధాకరమే అరెస్టు తీరు అభ్యంతరకరం
- హైకోర్టు కీలకవ్యాఖ్యలు
- 4 వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు
- ఆన్లైన్లో రాత్రి10.30 గం.లకు అప్లోడ్ అయిన తీర్పు కాపీ

హైదరాబాద్
ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 13::
సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో 14 రోజుల రిమాండ్ విధించింది. తనపై పెట్టిన ఎఫ్ఐఆర్ ను కొట్టివేయాలని కోరుతూ అల్లు అర్జున్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ పై ప్రస్తుతం హైకోర్టులో విచారణ జరుగుతోందని... హైకోర్టు నిర్ణయం వెలువడేంత వరకు వేచి చూడాలని కోర్టును బన్నీ తరపు లాయర్లు కోరారు. వారి విన్నపాన్ని తిరస్కరించిన కోర్టు... బన్నీకి రిమాండ్ విధించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ కు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ అల్లు అర్జున్ వేసిన పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు ఆ కేసులను కొట్టి వేసేందుకు నిరాకరించింది. అయితే తమ క్లయింట్ కు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అర్జున్ న్యాయవాదులు కోరారు.. దీనిపై స్పందించిన హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ను మంజూరు చేసింది..అల్లు అర్జున్‌కు హైకోర్టులో భారీ ఊరట దక్కింది. నాలుగు వారాల వెసులు బాటుతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది.మిగతాది 2లో...

## రైతన్నల తొలి పోరాటం విజయవంతమైంది

- చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు నేటి కార్యక్రమం అద్దంపట్టింది: జగన్
- చంద్రబాబు మోసాలను నిలదీస్తూ రైతులు రోడ్డెక్కారని వెల్లడి
- రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ శ్రేణులను అభినందిస్తున్నానంటూ ట్వీట్





అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 13:
కూటమి ప్రభుత్వ దగా పాలనపై రైతన్నల తొలి పోరాటం విజయవంతమైంది అంటూ వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతులు ఇవాళ రోడ్డెక్కారని వెల్లడించారు. రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ కార్యకర్తలు, నేతలకు అభినందనలు తెలుపుతున్నానని జగన్ ట్వీట్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ నేతల అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. కేవలం ఆరు నెలల పాలనకే చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు నేటి కార్యక్రమం అద్దంపట్టిందని స్పష్టం చేశారు. రైతన్నల ఆందోళనలను అడ్డుకోవడానికి చంద్రబాబు పోలీసులను ఉపయోగించుకుని పార్టీ నేతలపై, రైతులపై గృహ నిర్బంధాలకు దిగారని జగన్ ఆరోపించారుమిగతాది 2లో...

## అన్నదాతకు అండగా..

### కదం తొక్కిన రైతన్నలు.!

-టిడిపి ప్రభుత్వంలో దగా పడిన రైతన్నలకు అండగా వైఎస్ఆర్సిపి.




4లో

# అందరికీ సంక్షేమం

## అదే స్వర్ణాంధ్ర విజన్

తెలుగు జాతిని ఉన్నత స్థానంలో నిలపడమే లక్ష్యం

ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోన్న భారత్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 13:
అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తూ.. విజన్ డాక్యుమెంట్ తీసుకురావడం తమ అకుంఠిత దీక్షకు నిదర్శనమని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మహాసంకల్పంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. చారిత్రక సమావేశానికి హాజరైన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని అన్నారు. 2047లో మనం వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరపుకుంటామని, ఆ నాటికి భారతదేశం అగ్రదేశంగా మారాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ - 2047ను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని చంద్రబాబు వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్రం కూడా ఒక స్పష్టమైన లక్ష్యంతో స్వర్ణాంధ్ర-2047ను విజన్ డాక్యుమెంట్ రూపొందించుకుందని వ్యాఖ్యానించారు.మిగతాది 2లో...



## మౌలిక వసతులు హార్డ్ వేర్ అయితే...

### ఉపాధ్యాయులు సాఫ్ట్ వేర్

ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమావేశం

ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలు

గత ప్రభుత్వంలో మాదిరిగా తమ వద్ద పరదాలు ఉండవన్న మంత్రి

2లో



## భయపడొద్దు .. రాజీ పడొద్దు

### విజయవాడ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- ప్రజలకు తమ శక్తి తెలిసింది
- ఆఫీసర్లంటే అనుసంధాన కర్తలు
- గతంలో గట్టిగా అడగలేదు
- అందుకే ఇన్నీ సమస్యలు
- విజన్ స్వర్ణాంధ్ర మహా సంకల్పం
- అప్పట్లో విజన్ 2020 అర్థం కాలేదు
- సైబరాబాద్ చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే

2లో

## ఈవీ వాహనాలపై భారీగా రాయితీలు

పరిశ్రమలకు ప్రోత్సహకాలు

ఏపీలో ఈవీ పాలసీ విడుదల

ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 రూపకల్పన






2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## రైతన్నల తొలి పోరాటం
# విజయవంతమైంది

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ బెదిరింపులకు వారు ఎక్కడా వెనకడుగు వేయకుండా తమ డిమాండ్లు వినిపించడం హర్షణీయమని పేర్కొన్నారు. "రైతులకు ప్రతి ఏటా రూ.20 వేల పెట్టుబడి సాయం ఇస్తామని హామీ ఇచ్చారు... ఆ హామీని ఎందుకు అమలు చేయడంలేదని రైతులు ప్రశ్నించడం తప్పా చంద్రబాబు గారూ! ధాన్యం కొనుగోళ్లను మిల్లర్లకు, మధ్యవర్తులకు అప్పగించడంతో ప్రతి బస్తాకు రూ.300 నుంచి రూ.400 నష్టపోతున్నామని రైతులు నిలదీయడం తప్పా? పంటకు కనీస మద్దతు ధర అడగడం నేరమా? ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి తమపై అదనపు భారం మోపుతున్నారని రైతులు నిలదీయడం తప్పా? వారు తమ డిమాండ్లకు సంబంధించిన పత్రాలు కలెక్టర్లకు అందజేయకూడదా? తీవ్రంగా నష్టపోతున్నా రైతులు ఇలా చేయకూడదని అడ్డుపడడం చంద్రబాబు రాక్షస మనస్తత్వానికి నిదర్శనం. మరోవైపు, నీటి సంఘాల ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్నారు. ఎంపీ అవినాశ్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేశారు? నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం ఎందుకు? మీకు నచ్చినవాళ్లను నామినేట్ చేసుకుంటే సరిపోతుంది కదా! నీటి సంఘాల ఎన్నికలను అప్రజాస్వామికంగా జరుపుతుండడాన్ని ఖండిస్తున్నాం. ఈ ఎన్నికలను వైసీపీ బహిష్కరిస్తోంది. రైతుల తరపున వైసీపీ పోరాటం కొనసాగిస్తుంది" అని జగన్ స్పష్టం చేశారు.

# భయపడొద్దు .. రాజీ పడొద్దు: డిప్యూటీ సీఎం

అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 13:
ఉన్నతాధికారులంటే ప్రజలకు పాలకులకు మధ్య అనుసంధానకర్తలు అని, గత అయిదేళ్లలో ఒక్క ఉన్నతాధికారైనా గట్టిగా చెప్పి ఉంటే ఈనాడు ఇన్ని సమస్యలు వచ్చేవి కాదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్-2047 ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. ఎంతో అనుభవంతో ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను సమర్థంగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని వెల్లడించారు. దయచేసి గత ప్రభుత్వంలో మాదిరిగా భయపడుతూ రాజీపడొద్దని తెలిపారు. ప్రజలు కూడా తమ శక్తిని తాము తెలుసుకుని ఎన్నికల్లో గట్టి తీర్పు చెప్పారన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే అధికారులతో గట్టిగా పని చేయించగలమని అన్నారు. ఎన్నికలప్పుడు కనబరిచిన బాధ్యతను కొనసాగించాలని పవన్ అన్నారు. నా ముక్కు సూటితనంతో రాష్ట్రానికి మంచే జరగాలి అని అన్నారు.

### చంద్రబాబుపై ప్రశంసల జల్లు

ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారథ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉపముఖ్యమంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోట్లాది మంది కలలను సాకారం చేసే మహాసంకల్పమన్నారు. పార్టీ పెట్టి తాను నలిగిన తర్వాతే చంద్రబాబు విలువేంటో మరింత తెలిసి ఆయనపై అపార గౌరవం పెరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ నడపటం అంటే ఆత్మహత్యా సదృశ్యంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరికీ దిక్సూచీ అవసరమన్నారు. విజన్ 2020 తన స్థాయికి అర్థం కాలేదని తెలిపారు. ఫలితాలతో విజన్ 2020 అర్థమైందన్నారు. నాడు రాళ్లు రప్పలు చూసిన ప్రాంతంలో చంద్రబాబు సైబర్ సిటీ మహానగరాన్ని చూశారన్నారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ కొనియాడారు. ఎంతో కష్టపడి కట్టిన ట్విన్ టవర్స్‌ను ఉగ్రవాదులు ఒక పూటలోనే కూల్చేశారని.. నిర్మాణం విలువ తెలియని గత పాలకులూ ఇదే మాదిరి వ్యవహరించారన్నారు. చంద్రబాబు ఓపికను ఎన్నిసార్లు మెచ్చుకున్నా సరిపోదు, మేం మా కోసం కలలు కంటే ఆయన ప్రజల కోసం కలలు కంటున్నారు. అలాంటి అనుభవజ్ఞుడి వద్ద పనిచేయటం ఎంతో గర్వంగా ఉంది అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# అందరికీ సంక్షేమం అదే స్వర్ణాంధ్ర విజన్

(మొదటి పేజీ తరువాయి)

నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచీ ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యాడని, విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు. ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. నైపుణ శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమని తెలిపారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్లో చేర్చామని చంద్రబాబు వివరించారు. 'పది సూత్రాల వృద్ధి సోపానాలతో విలువైన విజన్ సాక్షాత్కరించింది. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ



వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి-ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత మార్గదర్శక సూత్రాల నవపథం ఆవిష్కృతమైంది' అని చంద్రబాబు వివరించారు.'నేను 1978 నుంచి అనేక ఎన్నికల్లో పోటీచేశాను. కానీ, 93 శాతం సక్సెస్ రేటు, 57 శాతం ఓటు బదిలీని 2024 ఎన్నికల్లో మాత్రమే చూశా. పవన్ కళ్యాణ్ వంటి మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషంగా ఉంది. పాలన చేపట్టాక చూస్తుంటే మా ఊహలకన్న ఎక్కువ విధ్వంసం జరిగిందని తెలిసింది. గాడితప్పిన పరిపాలనను చక్కదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. ప్రస్తుతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం మూడువేల డాలర్ల కంటే తక్కువగా ఉంది. 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లుకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ ప్రాంతానికి వెళ్లినప్పుడల్లా మేమందరం రాళ్లు మాత్రమే చూశాం. మీరు మాత్రం అందులో ఒక విజన్ చూశారని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అంటుంటార్న. ఆ రోజు అక్కడ ఒక సింగపూర్‌ను, దుబాయ్‌ను చూశా. న్యూయార్క్ వంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదనే ఆలోచన చేసి, ముందుకెళ్లాను. ఆనాడు చేసిన విజన్, పునాది కారణంగా హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే రాష్ట్రంగా తయారైందని చెప్పడానికి గర్వంగా ఉంది' అని చంద్రబాబు చెప్పారు.'మన దగ్గర మెరికల్లాంటి యువత ఉన్నారు. తిరుగులేని మానవవనరులు, సహజ వనరులు, నదులు, సముద్రతీరం ఉన్నాయి. వీటన్నింటినీ సక్రమంగా ఉపయోగించుకుంటే ఏదైనా సాధ్యమే. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ ఉండాలనే లక్ష్యంతో పది సూత్రాలతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం. సమాజమే దేవాలయం.. పేదలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్.. ఆ స్ఫూర్తితోనే నేడు జీరో పావర్టీ కోసం సంకల్పించాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# భారత రాజ్యాంగం గొప్పది.!

**-గిరిజన మహిళ భారత రాష్ట్రపతిగా -చాయ్ వాలా భారత ప్రధానమంత్రి.**

**-ఆటో వాలా ముఖ్యమంత్రి -ఇది భారత రాజ్యాంగం యొక్క గొప్పధనం**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి - లోక్ సభలో రాజ్యాంగంపై అద్భుత ప్రసంగం.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 13:
భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని, ప్రపంచానికే భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలిచిందని, అన్ని వర్గాలకు రాజ్యాంగం రక్షణగా నిలిచిందని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచన అద్భుతం అని, ఆయన నేతృత్వంలో రాచిన భారత రాజ్యాంగం వెలకట్టలేనిదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం లోక్ సభలో భారత రాజ్యాంగంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విశ్లేషనాత్మక ప్రసంగం చేశారు. మన రాజ్యాంగం వల్లే నేడు గిరిజన మహిళ భారత ప్రధమ పౌరురాలుగా ( రాష్ట్రపతిగా ) చాయ్ వాలా భారత ప్రధానమంత్రి గా, ఆటోవాలా యూపీ ముఖ్యమంత్రిగా కాగలిగారు అంటే భారత రాజ్యాంగం యొక్క గొప్పధనం అని లోక్ సభలో బైరెడ్డి శబరి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాంగ ఉల్లంగనకు పాల్పడిందని ఆమె ఆరోపించారు. 75 వ రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అద్భుతమైన ప్రసంగం చేశారు.

# వాహనాలపై భారీగా రాయితీలు

అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 13:
ఏపీలో కొత్త ఎలక్ట్రిక్ వాహనాల పాలసీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంత కాలంగా ఈవీలకు పన్ను ప్రోత్సహకాల విషయంలో ప్రతిష్టంభన నెలకొనడంతో వాహనాల కొనుగోళ్లు తగ్గిపోయాయి. పొరుగు రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నా ఏపీలో కొంత జాప్యం జరిగింది. ఎట్టకేలకు ఏపీలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచేలా ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. 2024-29 మధ్య పాలసీ నిబంధనలు అమలులో ఉంటాయని పేర్కొంది. విద్యుత్తు వాహనాల తయారీదారులతోపాటు కొనుగోలుదారులకూ రాయితీలు ప్రకటించింది. ఎలక్ట్రిక్ బ్యాటరీల సాయంతో నడిచే ద్విచక్రవాహనాలు, ఆటోలు, బస్సులు, రవాణా వాహనాలు, ట్రాక్టర్లకు ఇకపై ఏపీలో విక్రయ ధరలో 5 శాతం రాయితీ కల్పిస్తారు.ఆర్వీఎస్ఎస్ ఆపరేటర్ నుంచి సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ తీసుకుంటే వాహనం ధరలో 10 శాతం రాయితీ లభిస్తుంది. 2027 మార్చి వరకు జరిగే విక్రయాలపై మాత్రమే ఈ ప్రోత్సాహకం లభిస్తుంది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న అన్ని విద్యుత్ వాహనాలకు ఐదేళ్లపాటు రోడ్డు ట్యాక్స్ మినహాయింపు ఇస్తారు. అయితే హైబ్రిడ్ వాహనాలకు ఈ మినహాయింపు వర్తించదు' అని పాలసీలో పేర్కొన్నారు.ఎక్స్ షోరూమ్ ధరకు కూడా పరిమితి విధించింది. ద్విచక్రవాహనానికి గరిష్ఠంగా రూ. లక్ష, త్రి చక్ర వాహనానికి రూ.2 లక్షలు, సరకు రవాణా వాహనానికి రూ.5 లక్షలు, ట్రాక్టర్కు రూ.6 లక్షలు, విద్యుత్ బస్సుకు రూ.2 కోట్ల వరకు పరిమితిగా తీసుకుని ప్రభుత్వ రాయితీ వర్తింపజేస్తారు. మొదటి 5 వేల ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే వారికి ఖర్చులో 25% (గరిష్ఠంగా రూ. 3లక్షల) వరకు రాయితీ ఇస్తారు. 2029 నాటికి 2 లక్షల విద్యుత్ ద్విచక్రవాహనాలు రిజిస్టర్ చేయడం, 2029 నాటికి కనీసం 10 వేల త్రిచక్ర వాహనాలు, 20 వేల కొత్త కార్లను తీసుకురావడంతో పాటు ఆర్టీసీలో నూరు శాతం విద్యుత్ బస్సుల వినియోగం లక్ష్యంగా పెట్టుకున్నారు.30 కి.మీ.లకు ఒక విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ అందుబాటులో తీసుకువస్తారు. ఈ-మొబిలిటీ నగరాల నిర్మాణానికి రూ.500 కోట్లతో కార్పస్ నిధి ఏర్పాటు చేస్తారు. ఈ-మొబిలిటీ స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు 100 ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తారు. ఈవీ రంగంతో అనుసంధానమైన భాగస్వామ్య పక్షాల నుంచి తీసుకున్న అభిప్రాయాలకు అనుగుణంగా పాలసీ విధానాలను ప్రభుత్వం రూపొందించినట్టు పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, విడిభాగాల తయారీ యూనిట్లు, పబ్లిక్, ప్రైవేటు ఆపరేటర్ల ద్వారా చార్జింగ్/ స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో కొనుగోలు చేసిన విద్యుత్ వాహనాలు, రిజిస్ట్రేషన్ చేయడం, రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాప్ ఫెసిలిటీస్ (ఆర్వీఎస్ఎఫ్) ఆపరేటర్లు, ఈ- వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్లు, ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్లు (ఏటీఎస్) ఏర్పాటు చేయడం చేస్తారు.

# నంద్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం కోసం కృషి

**-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 13:
నంద్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కృషి చేస్తున్నామని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం తెలిపారు.నంద్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ (పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం ) తెలిపిందని ఎంపీ శబరి చెప్పారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆంధ్రప్రదేశ్ లోని జిల్లా కేంద్రం నంద్యాలలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వంకు విన్నవించారని, ఆంధ్రప్రదేశ్



ప్రభుత్వం కూడా జిల్లా కేంద్రం నంద్యాల పట్టణంలో కొత్తగా కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వంకు ప్రతిపాధన పంపిందని, ఈ రెండు ప్రతిపాదనల అవసరమైన ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ తమకు సమాచారం ఇచ్చినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.


# మౌలిక వసతులు హార్డ్ వేర్ అయితే...ఉపాధ్యాయులు సాఫ్ట్ వేర్

## ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమావేశం

అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 13:
జీవో. 117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, 100 రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాలతో లోకేశ్ శుక్రవారం నాడు ఉండవల్లి నివాసంలో 4 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు.
"రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక గత ఆరు నెలలుగా లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి సారించాం. ఇందులో భాగంగా పాఠశాల విద్య ఉన్నతాధికారులు ప్రతివారం ఉపాధ్యాయ సంఘాలతో సమస్యలపై నిరంతరం చర్చలు జరుపుతున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా మావద్ద పరదాలు ఉండవు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలంతా ప్రజలకు అందుబాటులో ఉంటారు.
సంస్కరణల అమలులో కొన్ని పొరపాట్లు జరిగితే సంబంధిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి వెనకాడం. అపార్ ఐడి నమోదు 70 శాతం పూర్తయ్యాక కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చాయి. వాటి పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం.
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతూ వస్తోంది. డ్రాపవుట్స్ కూడా పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడు సంస్కరణలు అమలుచేయడం అనివార్యం. ముఖ్యంగా ముస్లిం కుటుంబాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. ఫలితాల విషయంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు స్కూళ్లతో పోటీపడాలి. ఇందులో భాగంగా ఇటీవల మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించాం. ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నదే మా ఉద్దేశం. ఇందుకు అనుగుణంగా విధివిధానాలు రూపొందిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు సూచనలమేరకు బాలల్లో నైతిక విలువలు, మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందిస్తాం.
విధినిర్వహణలో మృతిచెందిన ఉపాధ్యాయుల కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు చేపడతాం. ఉపాధ్యాయులపై అనవసరమైన యాప్ ల భారం తగ్గించాం. ఇంకా అమలులో ఉన్న నాన్ అకడమికమ్ యాప్ ల బాధ్యతను తొలగించే అంశాన్ని పరిశీలిస్తాం. మౌలిక సదుపాయాలు హార్డ్ వేర్ అయితే టీచర్లు సాఫ్ట్ వేర్ లాంటి వారు. రాబోయే అయిదేళ్లలో ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ మా లక్ష్యం. ఉపాధ్యాయుల సహకారంతోనే అది సాధ్యం" అని లోకేశ్ వివరించారు.

# జైలు బెయిలు

(మొదటి పేజీ తరువాయి)



ఈ కేసులో పెట్టిన సెక్షన్లు అల్లు అర్జున్‌కు వర్తించవని హైకోర్టు తెలిపింది. యాక్టర్ అయినంత మాత్రాన సామాన్య పౌరుడికి వర్తించే మినహాయింపులను నిరాకరించలేమని పేర్కొంది. అల్లు అర్జున్‌కు కూడా జీవించే హక్కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. కేవలం నటుడు కాబట్టే 105 (%దీ%), 118 సెక్షన్ల కింద నేరాలను అల్లు అర్జున్‌కు ఆపాదించాలా? అని హైకోర్టు స్పందించింది. రేవతి కుటుంబంపై సానుభూతి ఉందని తెలిపింది. అంత మాత్రాన నేరాన్ని ఒక్కరిపైనే రుద్దలేం అని పేర్కొంది. ఇప్పటికే చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న అల్లు అర్జున్ నుంచి రూ.50 వేలు వ్యక్తిగత బాండ్ తీసుకుని తక్షణం విడుదల చేయాలని ఆ జైలు సూపరింటెండెంట్ ను హైకోర్టు ఆదేశించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 14 డిసెంబర్ 2024

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.




ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 13: పాణ్యం మండల కేంద్రంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే- ఫాతిమా షేక్ ల జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని ప్రతాప్ మాట్లాడు తూ ఈరోజు మనదేశంలో మహిళలు చదువుకుంటున్నారన్న, కలెక్టర్లుగా లాయర్లుగా, పోలీసులుగా డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, అంతరిక్ష పరిశోధకులుగా, రాణిస్తున్నారు అంటే అంతరిక్షంలో అడుగు పెడుతున్నారు. అంటే అది మహిళల గొప్పతనం కాదు వారికి విద్య అనే ఆయుధాన్ని ఇచ్చి అన్ని రంగాల్లో దూసుకుపోయేలా చేసిన గొప్పతనం సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ లు అయితే ఆ ఇద్దరి చదువుల తల్లులను మనకు అందించిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, మనకు ఆరాధ్యులు చదువుల తల్లులు బాలికల విద్య కోసం చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరిస్తూ వారి ఆశయాలతో ముందుకు నడవా లని శుక్రవారం ఏపీ మోడల్ స్కూల్,కాలేజీ లో సావిత్రిబాయి పూలే - ఫాతిమా షేక్ ల జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా విద్యార్థులు. రమ్య, కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టీ ఎరుకలి సర్టిఫికెట్ తో ఉద్యోగం చేస్తున్న గోవిందరాజులు పై చర్యలు తీసుకోవాలి. -బిటిఎఫ్



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 13: నందికొట్కూరు రాజవీధిలో నివాసం ఉంటున్న మేదరీ బి.సి కులానికి చెందిన తుమ్మల శేషయ్య కుమారుడు తుమ్మల గోవిందరాజులు నందికొట్కూరు హైస్కూల్ లో మరియు జూనియర్ కాలేజీలో రికార్డులు టాంపరింగ్ చేయించి బి.సి కులాన్ని ఎస్టీ ఎరుకలిగా మార్పిడి చేయించుకొని 2000 డిఎస్సీ ద్వారా ఎంపిక కాబడి టీచర్ ఉద్యోగం చేస్తున్న అంశంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ 24.09.2020న ఆధారాలతో పిర్యాదు చేసినట్లు జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు.కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఫిర్యాదుపై స్పందించి కర్నూలు తహసీల్దార్ వేంకటేశ్వర నాయక్ మరియు పగిడాల ఎంఇఓ సుభాన్ లను విచరణాధికారులుగా నియమించగా వారు విచారించి 18.02.2021న తమ నివేదిక సమర్పించి నేటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా చర్యలు తీసుకోలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తప్పుడు కుల దృవీకరణ పత్రాలతో ఉద్యోగం చేస్తున్న గోవిందరాజులు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని నేడు కర్నూలు డీఈఓ కార్యాలయ ఎడి శ్రీనివాసులు గారికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

## ఆచారాలను వ్యవహారాలను కాపాడుకోవాలి

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల డిసెంబర్ 13: మన పూర్వీకులు ఏర్పాటు చేసిన ఆచార వ్యవహారాలను కాపాడుకోవాలని, అందులో ఆరోగ్య సూత్రాలున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, శిరివెళ్ళ మండలం, వెంకటాపురం గ్రామంలో వెలసిన శివాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమాంతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి చేసిన భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. స్థానిక అర్చకులు పలుకూరు కిరణ్ కుమార్ శర్మ భక్తులందరిచే సశాస్త్రీయంగా కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహింప చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గాదె ఎలిగొండా రెడ్డి, స్థానిక సర్పంచ్ కందుల మల్లీశ్వరి, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు చంద్రశేఖర ఆచారి, వెంకటలక్ష్మి, రాజేశ్వరి, నర్సమ్మ, సరస్వతమ్మతో పాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.59.49 లక్షలు.

### -ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి.





ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 13:మహానంది దేవస్థానంలో కానుకల హుండీ లెక్కింపు ద్వారా రూ.59,49,355 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఈవో మాట్లాడుతూ.. ప్రధాన ఆలయాల్లో భక్తులు 43 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని, అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు ఉభయ దేవాలయాల ఉండి లెక్కింపునిర్వహించగా మహానంది దేవస్థానానికి రూ.59,49,355 లక్షలు వచ్చిందన్నారు. ఆలయాల ద్వారా రూ.57,94,430 వేలు అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ. 1,26,829వేలు గోసంరక్షణ ద్వారా రూ.28,096వేలు, వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి ,దేవస్థాన ఏఈవో మధు, పర్యవేక్షకులు, ఇన్స్పెక్టర్లు,ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి,భ్రమరాంబిక సేవా సమితి సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం బాలల మనోవికాసానికి దోహదం చేస్తుంది.!

### -సినీ టీవీ నటుడు సాయికిరణ్. -ముగిసిన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 13: ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల చెస్ అసోసియేషన్ నిర్వహణలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవంలో సినీ, టీవీ నటుడు, గాయకుడు సాయికిరణ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. నంద్యాల జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, సినీ నటుడు సాయికిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ ప్రతి చదరంగం మన దేశంలోనే ఆవిర్భవించిందని, క్రమ శిక్షణతో కూడిన నిరంతర సాధన ద్వారా నైపుణ్యాన్ని పెంచుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవడానికి బాలలకు, యువతకు మంచి అవకాశం ఉందన్నారు. 18 సంవత్సరాల వయసులో దొమ్మరాజు గూకేష్ ప్రపంచ ఛాంపియన్ గా భారతదేశం గర్వించే స్థాయిలో విజయం సాధించి అత్యంత చిన్న వయసులో ఈ ఘనత సాధించిన వ్యక్తిగా రికార్డ్ సృష్టించాడని, అతని స్ఫూర్తితో బాలలు చదరంగంలో ముందుకు సాగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవికృష్ణ, నటుడు సాయికిరణ్ లతో పాటు సాయికిరణ్ భార్య స్రవంతి, ఆర్బిటర్ గోవింద జీయర్,లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, లయన్స్ క్లబ్ యువజన విభాగం సభ్యులు రాజ్ పవన్, కిషోర్,సుజిత్ రాఘవ,పవన్, రత్నకుమార్ ,సాయి మనోజ్, చదరంగం అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు ఇమామ్ హుస్సేన్ ,రాజా చక్రవర్తి ,కోశాధికారి శ్రీనిష్, పర్యవేక్షకురాలు సుజాత పాల్గొన్నారు. వివిధ వయసు కేటగిరీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు బాలికలలో అన్షిత( కర్నూలు జిల్లా),పాన్య శ్రీవల్లి (ప్రకాశం జిల్లా),హారిక చౌదరి(అనంతపురం జిల్లా),అక్షయ (కృష్ణా జిల్లా),గీతామాధురి (కృష్ణా జిల్లా) విజయం సాధించగా బాలుర విభాగంలో శౌరి ఆర్యన్ (కడప జిల్లా),కార్తికేయ (కృష్ణా జిల్లా), సాత్విక్ (నెల్లూరు జిల్లా), లలిత్ కౌశిక్ (కృష్ణా జిల్లా),అర్జిత్ (నంద్యాల జిల్లా),భార్గవ శ్రీనివాస్ నాయక్ (పల్నాడు జిల్లా) ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్కూల్ గేమ్స్ చెస్ పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్స్ ఆయాలకు జీతాలు చెల్లించాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 13: ప్రభుత్వ పాఠశాల పనిచేస్తున్న స్వీపర్సు మరియు ఆయాల కు ఐదు నెలల జీతాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీ చలో విజయవాడ జయప్రదం చేయాలని పిలుపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్ మరియు ఆయాల పెండింగ్ వేతనాలపై ఈ నెల 16వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని నంద్యాల జిల్లాలో పనిచేస్తున్న పాఠశాల ల స్వీపర్స్ మరియు ఆయాలు పెద్ద ఎత్తున తరలిరావాలని నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు కార్మికులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేసిన వారికి ఐదు నెలలుగా జీతాలు పడకపోవడం వల్ల వారి కుటుంబాలు ఏ విధంగా నడపగలరని మీరు చేసే పని ఇప్పుడు వచ్చిన ప్రభుత్వానికి కనబడుట లేదా. పాఠశాలలో పనిచేసే కార్మికులు ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్న గారిని వర్గానికి చెందిన కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఐదు ఆరు మాసాల నుండి ఇబ్బంది పెడుతుంది. పోయిన నెల నవంబర్ 22వ తారీఖున మీకు డబ్బులు వచ్చాయని త్వరలోనే




పడతాయని. పేపర్లలో డబ్బా కొట్టుకున్నారే తప్ప ఈరోజు కూడా కార్మికుల అకౌంట్లో ఒక్క రూపాయి కూడా జమ చేయలేదంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపై ఎంత ప్రేమ చూపిస్తుందో అర్థం అవుతోంది. ప్రభుత్వ మారినప్పుడల్లా వీరు జీతాలు అడిగితే పీఎంఎఫ్ఎస్ ఎకౌంట్ అని. సీఎం ఎఫ్ ఎస్ ఎకౌంటు అని మరియు ట్రెజరరీ ఇబ్బందులని సాసివేత ధోరణిలో ఉంటుందే కాబట్టి వీరి పరిస్థితి ప్రభుత్వాలు వచ్చినప్పుడల్లా అగమ్య గోచరం అవుతుంది. దీనికి ఉదాహరణ ఈ జూన్ మాసం నుండి ఈరోజు కూడా కార్మికులు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందంటే సిగ్గుచేటని వెంటనే వీరి జీతాలు మంజూరు చేయాలని ఈ నెల 16వ తేదీన చలో విజయవాడలో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని సంఘ గౌరవ అధ్యక్షులు శ్రీ కంకిపాటి బుచ్చిబాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు దీనిలో భాగంగా పాఠశాలలో కార్మికులతో కలిసి ధర్నాకు రావాలని కార్మికులతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్బమ్మ ,పద్మమ్మ, రహమద్బి, పకీరమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలు, నిభందనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు

**-రోడ్డు ప్రమాదల నియంత్రణలో భాగంగా కొనసాగుతోన్న " ఫేస్ వాష్ అండ్ గో " కార్యక్రమం.**

**-కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న రాత్రి పహారాలు.**

**-జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా .**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 13: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం మరియు మద్యం,ఇసుక,గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు,శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు.నైట్ బీట్ లలో భాగంగా ప్రతి రోజూ సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై మరియు రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై దృషి నిఘా ఉంచుతూ అనుమానితుల వేలిముద్రలు తీసుకొని రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అర్ధరాత్రి దాటాక తెల్లవారుజాము వరకు రాష్ట్రీయ/ జాతీయ రహదారులపై వెళ్తున్న లారీలు, తదితర వాహనాలను ఆపి ఆ డ్రైవర్లకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగిస్తున్నారు. జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విస్రుతంగా అవగాహన కల్పిస్తున్నా నిభందనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 24 గంటల్లో డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే 441 మందిని గుర్తించి 2,29,375/-రూపాయలను జరిమానా విధించడం జరిగింది.మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే 21 మందిని గుర్తించి 21 వాహనాలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ గడిచిన 24 గంటలలో 75 కేసులు నమోదు చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న వారిపై 67 కేసులు నమోదు చేసి 5270/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది.ప్రజల జీవితాలను నాశనం చేసే మట్కా ,జూదం మొదలగు వాటిపై దాడులు చెయ్యడం జరిగింది.ఈ దాడులలో కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో పేకాట ఆడుచున్నారని రాబడిన సమాచారం మేరకు పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో దాడి చేసి ఒక కేసు నమోదు చెయ్యడంతో పాటు 13 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తదుపరి చర్య నిమిత్తం 15,250/- రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ పరిదిలోని ఎన్.రాచర్ల పోలీసు స్టేషన్ పరిదిలో మట్కా ఆడుచున్న వ్యక్తిని కనిపెట్టి ఒక కేసులు నమోదు చేసి అరెస్ట్ చెయ్యడంతోపాటు తదుపరిచర్య నిమిత్తం 3300/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో నాటు సారాయి ,అక్రమమధ్యం నియంత్రించడంలో భాగంగా 02 కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 10 (180 %ఎశ్రీ% ) మధ్యం బాటిళ్ళు,10 లీటర్ల నాటు సారాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది.

జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# అన్నదాతకు అండగా..

# కదం తొక్కిన రైతన్నలు..!

## -టిడిపి ప్రభుత్వంలో దగా పడిన రైతన్నలకు అండగా వైఎస్ఆర్సిపి.

**-పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.**

**-రైతు వ్యతిరేక ప్రభుత్వానికి అన్నదాతలు బుద్ధి చెప్పాలి**

**-ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి. -పంట నష్ట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 13:
వైఎస్ఆర్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాలలో అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి అనే భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా కేంద్రంలో నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, గంగుల బీజేంద్రా రెడ్డి, నందికొట్కూర్ నియోజకవర్గ ఇన్చార్జి డా.సుధీర్, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, భూమా కిషోర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూనెపల్లె ఉదయానంద హోటల్ నుండి భారీ ర్యాలీగా తరలి వెళ్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు అందజేశారు.

అనంతరం వై ఎస్ ఆర్ సి పి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని పంట దిగుబడులకు గిట్టుబాటు ధరలను కల్పించి ప్రభుత్వమే పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పంటల భీమా పథకాన్ని ఉచితంగా రైతులకు ఏర్పాటు చేయాలని, పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే అనేక సమస్యలను రైతన్నలు ఎదుర్కొంటున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత 2019-24 సంవత్సరాలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించి ఎం.ఎస్.పి కంటే అధిక ధరలతో ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఉచిత పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ అందిస్తూ రబీ, ఖరీఫ్ కాలాల్లో రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో రైతుల కోసం ఏర్పాటుచేసిన ఆర్బికే కేంద్రాలను నేడు టిడిపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. గత టిడిపి ప్రభుత్వం చంద్రబాబు పాలనలో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వర్షాలు కురిసి పంటలు పండాయని, రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. ఈ టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని, అలాగే రైతులకు 20వేల ఆర్థిక సహాయం అందిస్తానని మాయమాటలు చెప్పి ఎన్నికల్లో ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు.

టిడిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ రైతు సోదరులకు అండగా పోరాటాలు చేస్తామని భరోసాని ఇచ్చారు. రాష్ట్రంలో ఎప్పుడు టిడిపి పాలన ఉన్నా కూడా రైతులకు వ్యతిరేకమే అని అన్నారు. ఈ ఆరు నెలల టిడిపి పాలనలో రైతులు పండించిన వరి ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించకుండా, విస్మరించడంతో రైతులు పంట సాగు కోసం చేసిన ఖర్చు కూడా వచ్చే పరిస్థితి లేదని, దిగుబడులను తక్కువ ధరలకు అమ్మాల్సిన పరిస్థితి నెలకొన్నది అన్నారు. ఈ విధంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం 50 లక్షల మంది రైతులకు ఏడాదికి 1200 కోట్ల రూపాయలతో ఉచిత భీమా పథకాన్ని అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అలాగే ఉద్యానవన పంటలకు సంబంధించి విత్తనాల కొనుగోళ్లలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 40% వరకు సబ్సిడీ అందించారని గుర్తు చేశారు. అయితే నేడు టిడిపి ప్రభుత్వంలో కనీసం 25 శాతం వరకు సబ్సిడీ అందించే పరిస్థితి లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలను అమాయకులను చేసి సూపర్ సిక్స్ పథకాలని చెబుతూ మోసం చేశారని, వ్యవసాయానికి బడ్జెట్లో సరైన కేటాయింపులు కల్పించలేదని అన్నారు. టిడిపి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పి నేడు ఆ ఊసే లేదని అన్నారు. రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారని పేర్కొన్నారు.

వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షాన నిలబడుతుందని అధికారంలో ఉన్న ప్రభుత్వానికి రైతులను ఆదుకోవాలని బాధ్యతలను గుర్తు చేస్తూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

వైఎస్ఆర్ పార్టీ రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం సాగిస్తూనే ఉంటుందని, ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని అన్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పక నెరవేర్చారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకు వచ్చి గొంతెమ్మ కోరికలను చెప్పి హామీలను గుప్పించి సూపర్ సిక్స్ అనే పథకాలను చెప్పి ఓట్లను దండుకున్నారని, నేటికీ వాటిని ఎక్కడ నెరవేర్చిన పరిస్థితి లేదన్నారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, అనానుకూల పరిస్థితులలో పంట నష్టం జరిగిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని, విత్తనాలను, ఎరువులను రైతులకు సమృద్ధిగా అందించి సబ్సిడీ ఇవ్వాలని, ఉచిత పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, రైతులకు ఏడాదికి 20వేలు ఇస్తానని చెప్పిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అన్ని విధాలుగా దగాచేసిన టిడిపి ప్రభుత్వానికి రైతన్నలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎల్లప్పుడు అన్నదాతలకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు.

# మద్దతు ధరతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయండి.

## -రైస్ మిల్లర్లు, ట్రేడర్లను సూచించిన జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 13:
రైతు నష్టపోకుండా మద్దతు ధరతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ రైస్ మిల్లర్లు, ట్రేడర్లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వరి ధాన్యం మద్దతు ధరతో కొనుగోలు అంశంపై రైస్ మిల్లర్లు, ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సంవత్సరంలో జిల్లాలో వరి పంట దిగుబడి అధికంగా వచ్చిందన్నారు. జిల్లాలో ఎన్డీఎల్ ఆర్7 మరియు బిపిటి 5204 వెరైటీ రకాల వరి ధాన్యం దిగుబడులు జిల్లాలో అధికంగా వచ్చాయన్నారు. రైతులు పండించిన వరి ధాన్యానికి మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా మంచి ధర ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత సీజన్లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంట దిగుబడి అధికంగా రావడం వలన కొంతమేర ధరలు తగ్గాయన్నారు. కొన్నిచోట్ల వరి ధాన్యంలో తేమశాతం సాకుగా చూపి మిల్లర్లు, ట్రేడర్లు మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం కొనుగోలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. తేమశాతం తక్కువగా చూపి రైతుల నుండి ధాన్యాన్ని మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లయితే అలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రైతులు తమ ధాన్యంలో తేమ శాతాన్ని సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏ ఒక్క రైతు మద్దతు ధర కంటే తమ ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకట్రాముడు, డిఏం సివిల్ సప్లై రాజు నాయక్, అన్ని రైస్ మిల్లర్ల ట్రేడర్లు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 13:
రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పి .రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని సచివాలయం 1లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులు సమర్పించిన అర్జీలను ఆన్లైన్లో నమోదు చేస్తామని తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి, టీడీపి నాయకులు మహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి, మండల సర్వేయర్ రఫీ, వీఆర్వో జెజి బాబు, వెటర్నరీ వైద్యులు డాక్టర్ శివానంద్, తలారి కాషాన్న, తదితరులు పాల్గొన్నారు.

# నయన్ ఆటోమోటివ్స్ యమహా బైక్ షోరూమ్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్









ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 13:
నంద్యాల పట్టణంలోని ప్రథమ నంది ఆర్చ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన నయన్ ఆటోమోటివ్స్ యమహా బైక్ షోరూంను ముఖ్య అతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాలలో నూతన షోరూంను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని మోటార్ బైక్ రంగంలో నంద్యాల లో అన్ని కంపెనీల షోరూమ్స్ ఉన్నాయని అలాగే ఓల్డ్ కంపెనీ అయినా యమహా నంద్యాలలో బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి నాణ్యతతో కూడిన బైకులు మంచి మన్నిక , మంచి మైలేజీ ఇస్తాయని నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ కసిరెడ్డి నాగ ప్రవీణ్ రెడ్డి , జనరల్ మేనేజర్ సురేంద్ర , డిప్యూటీ మేనేజర్ పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహణ

## ఏపీ పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్లో స్వల్ప మార్పు!

అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 13:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ బడుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ప్రారంభమై 31వ తేదీతో ముగియనున్నాయి. అయితే ఈ షెడ్యూల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నట్లు తాజాగా విద్యాశాఖ వెల్లడించింది. మార్చి 31న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం తొలుత ప్రకటించగా.. సరిగ్గా అదే రోజున రంజాన్ పండగ వచ్చింది. రంజాన్ సెలవు దినంగా ప్రభుత్వ కేలండర్లోనూ ఉంది.నెలవంక మార్చి 31వ తేదీన కనిపిస్తే అదే రోజు రంజాన్ ఉంటుంది. ఒకవేళ ఆ రోజున పండగ వస్తే ఏప్రిల్ 1న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహిస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. దీంతో నెల వంక ఎప్పుడు కనిపిస్తుందో దానిని బట్టి సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. కాగా మొత్తం 7 పేపర్లకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. సామాన్యశాస్త్రంలో భౌతిక, రసాయన శాస్త్రాలు కలిపి ఒక పేపర్గా, జీవశాస్త్రం మరో పేపర్గా ఇవ్వనున్నారు.